# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS


www.veguchukkanews.com

నిజామాబాద్ శనివారం 19 ఏప్రిల్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 267

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## 29 నుంచి ఈఏపీసెట్ పరీక్ష.




- నిమిషం లేట్ అయినా నో ఎంట్రీ.
- 19 నుంచి వెబ్ సైట్ లో అగ్రికల్చర్, ఫార్మసీ హాల్ టికెట్లు.
- 22 నుంచి ఇంజనీరింగ్ అడ్మిట్ కార్డులు.
- మే 2 నుంచి 4 వరకు పరీక్షలు.
- రాష్ట్ర వ్యాప్తంగా 124 ఎగ్జామ్ సెంటర్లు.



# భూ సమస్యలన్నింటికీ పరిష్కారం

"గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ అన్నదాతల పాలిట శత్రువులా తయారై, వారి కుటుంబాలను రోడ్డుపాలు చేసింది. దాని నుంచి విముక్తి కలిగించి భూములపై ఎలాంటి చిక్కులు లేకుండా హక్కులు కలిగించేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం".

- త్వరలో శాశ్వత సర్వే చట్టం తీసుకొస్తాం
- గిరిజన ప్రాంత సమస్యలపైనా కమిటీ
- భూభారతి సదస్సుల్లో మంత్రి పొంగులేటి

2లో



## హైదరాబాద్‌లో వర్షబీభత్సం

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్:** అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరం అతలాకుతలమైంది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సహాయకచర్యల్లో తీవ్ర జాప్యం నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సహాయక చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. కూలిన చెట్లను వెంటనే తొలగించాలని డీఆర్ఎఫ్ సిబ్బందిని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి భారీ వర్షం పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రోడ్లపై నీరు నిలిస్తే వెంటనే తొలగించాలని పొన్నం సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో 33 మంది నక్సల్స్ లొంగుబాటు

అందరూ లొంగిపోవాలని అమిత్ షా పిలుపు



2లో



2లో

## వారిద్దరే చరిత్ర సృష్టించిన నాయకులు

మహారాణాప్రతాప్ సింహ విగ్రహావిష్కరణలో రాజ్‌నాథ్



## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

**ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్**

**గజ్వేల్:** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆ÷– సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు–, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఏఐ డేటా క్లస్టర్



**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్‌లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ బృందం రెండోరోజు శుక్రవారం భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ఒప్పందాలు చేసుకుంది.**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్‌లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ బృందం రెండోరోజు శుక్రవారం భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ఒప్పందాలు చేసుకుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ.10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు త్రైపాక్షిక ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన ఒప్పందంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ ప్రతినిధులు శరద్ సంఘీ, అలోక్ బాజ్‌పాయ్, కెన్ కట్సుయామా, తడావోకి నిషిమురా పాల్గొన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా.. ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో పేరొందిన కంపెనీ. యాభై కంటే ఎక్కువ దేశాల్లో 1,93,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఒకటిగా ఈ కంపెనీ గుర్తింపు పొందింది. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తోంది. నెయిసా నిర్దిష్ట ఏఐ కంప్యూట్ సొల్యూషన్స్‌ను అందించటంపై దృష్టి సారిస్తోంది.కొత్త ఆవిష్కరణల కేంద్రంగా....

హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తిమంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్‌ను నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను ఉపయోగిస్తారు.

ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ(ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుందిపెట్టుబడులను ఆకర్షిస్తున్న సరళీకృత పారిశ్రామిక విధానాలు

ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళీకృత పారిశ్రామిక విధానాలు.. పెట్టుబడులను భారీగా ఆకర్షించడంలో దోహదపడుతున్నాయని అన్నారు. "నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుంది.



## మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

**మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా**
**ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్: ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ– చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ– చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



## భగవద్గీతకు యునెస్కో గుర్తింపు

**ఇది సంతోషకరమైన వార్త అంటూ పవన్ పోస్ట్**

**అమరావతి:** యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్ లో భగవద్గీత, భరతముని నాట్య శాస్త్రాలకు చోటు దక్కడంపై డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్టు చేశారు. మన సంస్కృతి మన దేశానికి ఆత్మ లాంటిదన్నారు. ఈ సంస్కృతి ఎన్నడూ గుర్తింపు కోరుకోలేదని.. మానవాళికి మంచిని అందించడమే దాని ఉద్దేశం అన్నారు. ఇప్పుడు యునెస్కో మన సంస్కృతిని గుర్తించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశం సనాతన ధర్మానికి శాశ్వత చిహ్నంగా, ఆధ్యాత్మిక సత్యానికి అమర మార్గదర్శిగా ఉందని చెప్పుకొచ్చారు. భగవద్గీత ప్రపంచానికే మార్గదర్శి.. వేల ఏళ్ల నాటి నాట్య కళకు భారత దేశం ప్రతీక. నాగరికతను నేర్పించిందే మన భగవద్గీత. మన నమ్మకాలను, వ్యవస్థలను పెంచడానికి ఈ గుర్తింపు చాలా అవసరం. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా మన ధర్మం గురించి చేస్తున్న కృషి వల్లే ఇది సాధ్యం అయింది. మన దేశ కల్చర్ శాఖ కూడా దీని వెనకాల ఉంది. ఇది మనందరికీ గొప్ప విషయం' అంటూ తెలిపారు పవన్ కల్యాణ్. ఆయన చేసిన టీ–÷–వట్ కొద్ది క్షణాల్లోనే వైరల్ అయిపోయింది.

## రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం



2లో

వేగుచుక్క

# భూ సమస్యలన్నింటికీ పరిష్కారం

మహబూబాబాద్:గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ అన్నదాతల పాలిట శత్రువులా తయారై, వారి కుటుంబాలను రోడ్డుపాలు చేసింది. దాని నుంచి విముక్తి కలిగించి భూములపై ఎలాంటి చిక్కులు లేకుండా హక్కులు కలిగించేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం" అని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టులో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో, ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం పూసాయిలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "కేసీఆర్ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చాక రాష్ట్రంలో ఎక్కడా రెవెన్యూ సదస్సులు నిర్వహించలేదు. సదస్సులు పెట్టి ఉంటే ప్రజలు ఆనాడే తిరగబడేవారు. ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే ధరణిని బంగాళాఖాతంలో విసిరేసి భూభారతిని తీసుకొచ్చాం. రైతులు భూ సమస్యల పరిష్కారానికి ఇకపై అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సిన అవసరం లేదు. మహిళల మెడలోని తాళిబొట్లు అమ్మి హైకోర్టుకు వెళ్లనక్కర్లేదు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 9.24 లక్షల సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరిస్తాం. కేసీఆర్ ప్రభుత్వం ధరణితో రైతుల పేర్లకు బదులు గులాబీ చొక్కా వేసుకున్న వారికి పట్టా పాసుపుస్తకాలిచ్చింది. అలా ధరణి పార్ట్-బిలో 18 లక్షల ఎకరాల భూములున్నాయి. అందులో పేదల భూములు 6.5 లక్షల ఎకరాలున్నాయి. వారి భూసమస్యలకు ఇప్పుడు పరిష్కారం చూపుతాం. హద్దుల చిక్కులు తొలగించేలా రాబోయే రోజుల్లో శాశ్వత సర్వే చట్టం తీసుకొస్తాం. ఈ మేరకు ఆరు వేల మందికి సర్వేయర్లుగా శిక్షణ ఇస్తాం. మరో వెయ్యి మంది సర్వేయర్ల నియామకం చేపడతాం. కేసీఆర్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడంతో గ్రామాల్లో భూములను కాపాడే వారు లేకుండా పోయారు. మళ్లీ వారి సేవలను కొనసాగించాలనే ఆలోచనతో దాదాపు 6వేల మందిని నియమిస్తున్నాం.

రాష్ట్రంలో ఆబాదీ ఇళ్లకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం. గిరిజన, గిరిజనేతరులుండే ప్రాంతాల్లో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తాం. జిల్లాలు/ఉమ్మడి జిల్లాల వారీగా ల్యాండ్ ట్రైబ్యునల్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నాం. రెవెన్యూ మంత్రి, సీసీఎల్ఏ కార్యాలయాల్లో భూభారతిపై టోల్‌ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెస్తాం. అధికారులకు ఒకటే చెబుతున్నా... ఎక్కడా పేదలను ఇబ్బంది పెట్టొద్దు. న్యాయముంటే ఏ పార్టీ అని చూడకండి. తప్పుంటే నా పని కూడా చేయవద్దు" అని స్పష్టంచేశారు. అనంతరం మంత్రులు సీతక్క, కొండా సురేఖలు మాట్లాడుతూ... గత ప్రభుత్వం ధరణిని తీసుకొచ్చి రైతుల ఆత్మహత్యలకు కారణమైందని, నిరుపేదలను మోసం చేసిందని మండిపడ్డారు. వెంకటాపూర్ సదస్సులో మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి జ్యోతిబుద్ధప్రకాష్, ఎమ్మెల్యేలు సత్యనారాయణరావు, నాగరాజు, ములుగు కలెక్టర్ దివాకర తదితరులు పాల్గొన్నారు.

"గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ అన్నదాతల పాలిట శత్రువులా తయారై, వారి కుటుంబాలను రోడ్డుపాలు చేసింది. దాని నుంచి విముక్తి కలిగించి భూములపై ఎలాంటి చిక్కులు లేకుండా హక్కులు కలిగించేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం".

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

హైదరాబాద్:తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టు-బడలు పెట్టేందుకు రావాలని సాదరంగా ఆహ్వానించారు. దేశంలోనే కొత్త రాష్ట్రం.. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణ మీకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతోంది.. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది,' అన్నారు.

టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. మీ నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను,..' అని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు మాటిచ్చారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ- సెంటర్లు,



ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టె-క్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టాలని.. భారత్, జపాన్ కలిసికట్టు-గా ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ భారత్-జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాల గురించి మాట్లాడారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ.. తెలంగాణతో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీ-గా హైదరాబాద్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, దేశంలోనే అద్భుతంగా నిర్మించ తలపెట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్ టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో జపాన్ కంపెనీలకు తెలంగాణలో పెట్టు-బడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు. రోడ్‌షో తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం మరియు జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది.

# ఛత్తీస్‌ఘడ్‌లో 33 మంది నక్సల్స్ లొంగుబాటు

రాయ్‌పూర్:వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలైట్లను తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గురువారం మరోమారు ప్రకటించిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 33 మంది నక్సలైట్లు శుక్రవారంనాడు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్‌పై రూ.49 లక్షల రివార్డు ఉంది. తాజాగా లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలతో సహా 22 మంది సీనియర్ పోలీసులు అధికారులు, సీఆర్‌పీఎఫ్ ముందు లొంగిపోయారు. ఆ తర్వాత మరో 11 మంది పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో ఇద్దరు మహిళా నక్సల్స్ ఉన్నారు. మావోయిస్టు సిద్ధాంతాల భావజాలం, స్థానిక

గిరిజనలపై జరిగిన దురాగతాలపై విసిగిపోయి లొంగిపోతున్నట్టు- వీరంతా ప్రకటించారని సుక్మా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ తెలిపారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు- రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రివార్డులను అందచేస్తామన్నారు. అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ సాధ్యమైనంత త్వరగా లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం నాడు మరోసారి పిలుపునిచ్చారు. 2026 మార్చి 31 కల్లా నక్సల్స్ బెడద నుంచి దేశానికి విముక్తి కలిగించాలనే కృతనిశ్చయంతో కేంద్రం ఉందని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో 22 మంది మావోయిస్టులను కోబ్రా కమెండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేశారని, వారి నుంచి అధునాతన ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నారని అమిత్‌షా తెలిపారు. 11 మంది మావోయిస్టులు కూడా సుక్మా జిల్లా బడేసేటీ- పంచాయతీలో లొంగిపోయారని, దీంతో నక్సల్స్ బెడద నుంచి ఆ పంచాయతీకి విముక్తి లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# విద్యార్థుల వీసాల రద్దులో 50శాతం భారతీయులే

న్యూఢిల్లీ:అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న క్రమంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్

అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటు-వంటి స్పందన లేదు. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు- కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియ జేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

# వారిద్దరే చరిత్ర సృష్టించిన నాయకులు

**ఛత్రపతి:** మేవాడ్‌ని పాలించిన మహారాణా ప్రతాప్, ఛత్రపతి శివాజీ మహారాజ్.. ఇద్దరూ నిజమైన జాతీయ హీరోలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. అంతేగానీ,

మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాదన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఏర్పాటు- చేసిన మహా రాణాప్రతాప్ విగ్రహాన్ని సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ధైర్యం, దేశభక్తికి మహారాణా ప్రతాప్ ప్రతిరూపమన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ వ్యూహాలకు మహారాణా ప్రతాప్ నుంచే ప్రేరణ పొందారని తెలిపారు. భారత స్వాతంత్ర్యానంతరం కొందరు వామపక్ష చరిత్రకారులు రాణా ప్రతాప్, శివాజీ మహారాజ్‌కు తగినంత గుర్తింపు ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. ఔరంగజేబును మాత్రం ప్రశంసించారని పేర్కొన్నారు. ఔరంగజేబును హీరోగా భావించేవారు అతడి క్రూరత్వం, ఛాందసవాదంపై పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాసిన పుస్తకం చదివాలని ఈ సందర్భంగా సూచించారు. మహారాణా ప్రతాప్ తన ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నే త్యాగం చేశారని కొనియాడారు. అక్బర్ ఆధిపత్యాన్ని సవాల్ చేశారని.. అన్నివర్గాల ప్రజలను ఏకం చేసి తన ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచారన్నారు. ఆదివాసీలు, ముస్లింలు ఆయన సైన్యంలో భాగంగా ఉండేవారని.. హకీం ఖాన్ సూరి మొఘలులతో జరిగిన హల్దిఘాటీ- యుద్ధంలో తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. ముస్లిం యువకులు శివాజీ మహారాజ్‌కు బాడీగార్డుగా ఉండేవారన్నారు.

# 29 నుంచి ఈఏపీసెట్ పరీక్ష.

వేగుచుక్క న్యూస్,హైదరాబాద్:




తెలంగాణలో ఈ నెల 29 నుంచి మే 4 వరకు రాష్ట్రంలో ఈఏపీసెట్ పరీక్షలు నిర్వహించను న్నారు. ఒక్క నిమిషం లేట్ అయ్యినా ఎగ్జామ్ కు అనుమతించబోమని ఉన్నత విద్యామండలి అధికారులు తెలిపారు. ఈఏపీసెట్ ఏర్పాట్ల కు సంబంధించిన వివరాలను శుక్రవారం వెల్లడించారు. ఈనెల 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ఎంట్రెన్స్ ఎగ్జామ్ జరుగుతుందని తెలిపారు. అలాగే మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ పరీక్ష నిర్వహిస్తూ న్నట్టు పేర్కొన్నారు. ప్రతి రోజూ రెండు సెషన్లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు పరీ క్షలు జరుగుతాయని తెలిపారు. బీటెక్ ప్రవేశ పరీక్షకు 2,19,420 మంది.. అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షకు 86,101 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాం తాల్లో 124 సెంట ర్లు ఏర్పాటు చేశారు. అగ్రికల్చర్, ఫార్మా విద్యార్థులు రేపటి నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని, 22 నుంచి ఇంజినీరింగ్ అడ్మిట్ కార్డులు వెబ్సైట్లో అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఒక్క నిమి షం ఆలస్యంగా వచ్చినా పరీక్షకు అనుమతి ఉండదని అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాడేదెవరు ?

దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అసవరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్దానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్ధికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్దం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఏ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు

పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది.

# రాష్టానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలాడుతన్నాయని టీపీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలాడుతున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు ,మతాలు పంచాయతీ పెట్టేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దిన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి. నువ్ మగాడివి అయితే 10 ఏండ్లలో నీ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకు రా అంటూ సవాల్ చేశారు. దిగజారుడు భాష రాజకీయాల్లో మంచిది కాదు. 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండీ రాష్టానికి ఏం తెచ్చారని నిలదీసారు.. కిషన్ రెడ్డికి మతం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్ రెడ్డి, సంజయ్ ..ఎంపీలతో ఏనాడైనా మాట్లాడారా.పనికిరాని వాళ్లు ఏఐ పోస్టులు పెడితే కిషన్ రెడ్డి వాటిని కాపీ కొడతాడు. బండి సంజయ్ ఎపుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు. సన్నబియ్యం కేంద్రానివి అంటడు. మరి బీజేపీపాలిత రాష్టాల్లో ఎందుకివ్వట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంపై దాడే

విజయవాడ: న్యాయవ్యవస్థపై ముఖ్యంగా సుప్రీం తీరుపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. జడ్జీలకు బాధ్యత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. సుప్రీంకోర్టు తాజా తీర్పు రాష్ట్రపతిని ఆదేశిస్తోందని. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని కామెంట్ చేశారు.. అయితే, ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలను సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశంలో అధికారంలో ఉన్న పెద్దలు న్యాయవ్యవస్థ పై దాడి చేస్తున్నారు.. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం.. రాష్ట్రాల గవర్నర్ల పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆయనకు నచ్చడం లేదు.. దేశంలో ఎమర్జన్సీ నాటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు.. ?వక్ఫ్ లో ఇతర మతస్తులను పెట్టొద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగం పై దాడిగా పేర్కొన్నారు.

వేగుచుక్క

# కార్మికుల హక్కుల కోసం జెల్ల మురళి పోరాటం

## - తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 18:**






కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి, ఆదర్శ కమ్యూనిస్టు జెల్ల మురళి అని ప్రగతి శీల భవన మరియు ఇతర నిర్మాణాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ అన్నారు. జెల్ల మురళి సంస్మరణ సభ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బోర్గం(పి) శ్రామిక నగర్ గూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెట్టుబడిదారులు శ్రామిక వర్గాన్ని శ్రమను దోచుకుంటూనే ఉన్నారని అన్నారు. ఆ దోపిడీ వర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఇన్నేళ్లు మురళి పోరాడి శ్రామికుల పక్షాన నిలబడ్డారని తెలిపారు. పీడిత ప్రజలకు సమాన అవకాశాలు ఇవ్వాలని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని మురళి కోరుకున్నాడని అన్నారు.

నిజామాబాద్ నగరంలో వందలాది మంది పేద కుటుంబాలకు ఇండ్ల పట్టాల ఉద్యమంలో మురళి అన్న ముందున్నాడని, అన్న జీవించినంత కాలం కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి ఆదర్శంగా ఉన్నడని, ఆయన మరణం విప్లవోద్యమానికి తీరనిలోటని అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ, బిజెపి కేంద్ర ప్రభుత్వ హిందుత్వ రాజకీయాలు ప్రజలకు ఏం కావాలో ప్రశ్నించకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో మొత్తం శ్రామిక వర్గంలో హిందూ మతంలో ఉన్న కార్మిక వర్గమే ఎక్కువ శాతం ఉన్నదని మరి అలాంటి కార్మిక వర్గానికి నీడ, తిండి, మౌలిక సదుపాయాలు, ఉద్యోగాలు, శ్రమకు తగ్గ వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ విధానాలపై ప్రజలు, శ్రామిక వర్గం కళ్ళు తెరవాలని, మతం పేరుతో చేస్తున్న దోపిడి, మోసంను తిరస్కరించాలని కోరారు.

నిజామాబాద్ నగరంలో ఐఎఫ్టియు సంఘ నిర్మాణాన్ని విస్తృతం చేయడంలో కీలకపాత్ర ఉందన్నారు. ప్రజల్ని, కార్మిక వర్గం ను ఏకం చేసి, కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించినప్పుడే జెల్ల మురళికి నిజమైన నివాళి అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. ఈ సభలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య, ఎన్ దాసు, నీలం సాయిబాబా, మల్లిఖార్జున్ లు ప్రసంగించారు. డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, కుటుంబసభ్యులు శ్రామిక నగర్ గూడెం ప్రజలు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో 40 గొర్రెలు మృతి

## సుమారు రూ" 5లక్షల నష్టం



**వేగుచుక్క న్యూస్:**

కామారెడ్డి జిల్లాలోని ఇస్రోజివాడి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం పిడుగుపాటుతో 40 గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కడారి దేవయ్య శుక్రవారం గొర్రెలను మేతకు తీసుకు వెళ్ళగా ఉరుములతో కూడిన పిడుగులు గొర్రెల మందపై పడడంతో 40 కి పైగా గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. దీంతో సుమారు 5 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# ఐడీఓసీ (కలెక్టరేట్)లో కంట్రోల్ రూం ఏర్పాటు

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 18**



జిల్లాలో ప్రస్తుత వేసవిలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినా, ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 6644 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలు, తాగునీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు

# కోతుల దాడిలో వృద్ధురాలి మృతి

**వేగుచుక్క న్యూస్,**




వరంగల్: కోతుల దాడిలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసు కుంది. వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం, పేర్కవేడు గ్రామానికి చెందిన దురిశెట్టి మల్లమ్మ (76) శుక్రవారం ఉదయం స్నానం చేసేందుకు వేడి నీళ్లు పట్టుకొని బాత్రూంలోకి వెళ్తుండగా ఒక్కసారిగా కోతులు దాడి చేశాయి. దీంతో భయపడిన మల్లమ్మ కాలు వెనక్కు వేయగా కింద పడిపోయింది. దీంతో వేడి నీళ్లు సైతం ఆమె ఛాతీపై పడగా.. అపస్మారక స్థితిలో ఉండగానే కోతులు ఆమెపై దాడి చేశాయి. స్థా నికులు గమనించి ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారు.

# ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు

## వినయ్ రెడ్డి చొరవతో రూ"50 కోట్ల 82 లక్షల నిధులు

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, ఏప్రిల్ 18**




PODDUTURI VINAY KUMAR REDDY
Incharge, Armoor Assembly Constituency
PVR Bhavan, H.No: 1-16/20, Vidya Nagar Colony, Perkit, Armoor, Nizamabad District 503224
Collector / Nizamabad
JUPALLY KRISHNA RAO

కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి చొరవతో ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పట్టణంలో వివిధ పనులకు రూ" 32.57 కోట్లు, 14.25 కోట్లు మరియు 4 కోట్ల నిధులు మినీ ట్యాంక్ బండ్ కోసం మొత్తం కలిపి 50 కోట్ల 82 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినయ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్మూర్ పట్టణానికి టీయూఎఫ్ఐడిసి నిధుల కోసం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును సంప్రదించి గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రద్దయినటువంటి నిధులను రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రివర్యులు ప్రస్తుత బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి నీ సంప్రదించి నిధులను విడుదల చేయడానికి కృషి చేసినట్టు వివరించారు. నిధుల విడుదలకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ వినయ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల వీసాల రద్దులో 50శాతం భారతీయులే

## ఆందోళన వ్యక్తంచేసిన కాంగ్రెస్ పార్టీ

## అమెరికా దృష్టికి తీసుకెళ్లాలన్న జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ:** అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న క్రమంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటు-వంటి స్పందన లేదు. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు- కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియ జేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

# బిజెపిలో మారుతున్న సమీకరణాలు

## సమర్ధ అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు

## పార్టీ,ప్రభుత్వంలో మార్పులు అంటూ ప్రచారం

**న్యూఢిల్లీ:** బిజెపి తదుపరి అధ్యక్షుడి ఎంపికపై బిజెపి ఇంకా స్పష్టత ఇవ్వకున్నా.. సమర్ధ నేత అన్వేషణలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణ్యాదికి చెందిన, బలహీనవర్గాలకు చెందిన నాయకుడిని ఎంపికచేసే పనిలో ఉన్నట్లు దేశ రాజధానిలో వార్తలు ప్రచారం అవుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడితో పాటు, పలు రాష్ట్రాల అధ్యక్షులను నియమించాల్సి ఉంది. సామాజిక సమీకరణాలు కూడా ముఖ్యమే. అన్నింటికీ మించి ఆర్ఎస్ఎస్ భావజాలానికి దగ్గరగా ఉన్న సమర్ధ నేత కూడా అవసరమే. ఈ క్రమంలో గతంలో శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు బలంగా వినిపించింది. మధ్యప్రదేశ్ సిఎంగా బలమైన ముద్ర వేసారు. ఇప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా మంచిపేరు తెచ్చుకున్నారు. ఆయనపట్ల ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకత ఉండకపోవచ్చు. ఇదంతా ఒక ఎత్తయితే దక్షిణాదిలో పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బిజెపి అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని మోడీ సందర్శించడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో త్వరలో భారతీయ జనతా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలక మార్పులు జరగనున్నట్లు రాజకీయ ప్రచారం సాగుతోంది. మరో వారం పది రోజుల్లో బీజేపీకి జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీపై పూర్తిగా పట్టుబిగించి ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయనున్న బలమైన నేతనే పార్టీ అధ్యక్షుడుగా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేతలకు, బీజేపీ అగ్రనేతలకు మధ్య చర్చ సాగిందన్న ప్రచారం కూడా ఉంది. ఈ క్రమంలోనే బలమైన నేత అన్వేషణలో ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, హరియాణా సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను కూడా నియమించాల్సి ఉంది. పార్టీలో సిద్ధాంతానికి కట్టుబడి ఉండే నేతలను ప్రధాన కార్యదర్శులుగా, కార్యదర్శులుగా నియమించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ప్రధాని మోదీ పూర్తిస్థాయి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరపనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తున్నవారికి అవకాశం కల్పించనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పార్టీలోనూ, మంత్రివర్గంలోనూ యువనేతలకు కూడా కీలక ప్రాధాన్యం కల్పించనున్నట్లు- తెలిసింది. నాలుగైదు రాష్ట్రాల్లో గవర్నర్లను కూడా మార్చే అవకాశాలు లేకపోలేదు. మరోవైపు హోంమంత్రి అమిత్ షా కూడా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ తో చర్చలు జరిపారు. మోదీ కూడా వీరితో మంతనాలు జరిపినట్లు సమాచారం. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైను కేంద్రంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆయన దక్షిణాదిలో,ముఖ్యంగా తమిళనాడులో ప్రభావంచూపే నేతగా ఎదిగారు.

# ప్రజా సమస్యలపై పోరాడేదెవరు

దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అసవరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్ధికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్ధం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది.

# అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం


## శ్రామికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**న్యూఢిల్లీ:** సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం. అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పారు ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది.



ఊర్వశీ రౌతేలా వ్యాఖ్యలపై టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఆమె మాటలను సరిగ్గా అర్థం చేసుకోవాలని కోరింది.

# 'స్పిరిట్' పూర్తి చేశాకే?



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న రెండు సినిమాలు ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఒకటి 'ది రాజాసాబ్' కాగా, మరొకటి హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా. మరో సినిమా 'స్పిరిట్'తోపాటు, ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందనున్న సినిమా కూడా ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయి. ఆయా సినిమాల చిత్రీకరణలు, నిర్మాణానంతర పనుల్లో ఆలస్యం కారణంగా... కథానాయకులు, దర్శకుల ప్రాధాన్యాలు మారుతుంటాయి. ఈ క్రమంలో అనూహ్యంగా కొత్త ప్రాజెక్టులు తెరపైకొస్తుంటాయి. అలా టాలీవుడ్‌లో ప్రస్తుతం పలు కలయికలు ప్రచారంలో ఉన్నాయి. 'స్పిరిట్' ఆలస్యం అవుతుండడంతో కథానాయకుడు ప్రభాస్‌కి సంబంధించి, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా చేయనున్న సినిమాల గురించి పలు ఊహాగానాలు ప్రచారంలోకి వస్తున్నాయి. 'స్పిరిట్' స్థానంలో వీళ్లిద్దరూ వేరే ప్రాజెక్టుల్ని పట్టాలెక్కిస్తారనేది వాటి సారాంశం. అయితే ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా ఇద్దరూ కూడా 'స్పిరిట్' పూర్తి చేశాకే ఇతర ప్రాజెక్టులపైన దృష్టిపెట్టనున్నట్టు తెలిసింది. ఇటీవలే ఈ సినిమా కోసం లొకేషన్ల ఎంపికపై కసరత్తులు కూడా పూర్తయ్యాయి. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కనుందని తెలిసింది. ఇందులో ప్రభాస్ పోలీస్ అధికారిగా నటించనున్నారు.

# 'డాన్ 3'లో శార్వరీ

మరి కొద్దిరోజుల్లో 'ఆల్ఫా' సినిమాతో తనలోని యాక్షన్ కోణాన్ని సినీ ప్రియులకు పరిచయం చేయనున్న కథానాయిక శార్వరీ వాఘ్. ఇప్పుడామె మరో భారీ ప్రాజెక్టులో భాగమైనట్లు తెలుస్తోంది. బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'డాన్ 3'. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఫర్హాన్ అక్తర్ రూపొందిస్తున్నారు. రితేశ్ సిధ్వానీ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కథానాయిక శార్వరీ వాఘ్ కీలక పాత్రలో నటించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం. గతంలో విడుదలై విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న 'డాన్' ఫ్రాంచైజీలో భాగంగా రూపొందుతున్న చిత్రమిది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా ఈ ఏడాదిలోనే చిత్రీకరణను ప్రారంభించుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఫర్హాన్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




# ఎన్ని నిందలు వేసినా ఏమీ అనుకోను



ఏఆర్ రెహమాన్‌ను ఉద్దేశించి ప్రముఖ గాయకుడు అభిజీత్ ఇటీవల విమర్శలు చేసిన విషయం తెలిసిందే. దీనిని ఉద్దేశించి రెహమాన్ తాజాగా స్పందించారు. ఎన్ని విషయాల్లో తనని తప్పుపట్టినా తాను ఏమీ అనుకోనని అన్నారు. ప్రతిఒక్కరికీ ఒక్కో అభిప్రాయం ఉంటుందని.. దానిని తప్పుపట్టాల్సిన అవసరం లేదని వెల్లడించారు. "అన్ని విషయాలకు నన్ను తప్పుపట్టడం బాగానే ఉంది. అభిజీత్ నాపై ఎలాంటి విమర్శలు చేసినా నేను ఆయన్ని గౌరవిస్తూనే ఉంటా. ఆయన అంటే నాకెంతో అభిమానం. ప్రేమతో ఆయనకు స్వీట్స్ పంపుతా. నా వర్క్‌పై ఆయనకు ఉన్న అభిప్రాయాన్ని ఆవిధంగా బయటపెట్టారు. దానిని నేను ఏమాత్రం తప్పుపట్టను. ఎందుకంటే ప్రతి విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుంది" అని రెహమాన్ అన్నారు.

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అభిజీత్ సంగీత రంగంలో వస్తోన్న మార్పులపై స్పందించారు. ఇందులోభాగంగా ఆయన ఏఆర్ రెహమాన్ గురించి మాట్లాడారు. రెహమాన్ ఎక్కువగా టెక్నాలజీపై ఆధారపడుతున్నారని విమర్శించారు. గాయనీగాయకులకు బదులు.. టెక్నాలజీని ఉపయోగించి ఆయన మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారన్నారు. దానివల్ల ఎంతోమందికి ఉపాధి లేకుండా పోతుందని తెలిపారు. ఈ వ్యాఖ్యల పైనా రెహమాన్ మాట్లాడారు. ఇప్పటికే తాను ఒక మహిళా ఆర్కెస్ట్రా బృందాన్ని సిద్ధం చేసినట్లు వెల్లడించారు. "దుబాయ్ వేదికగా ఇటీవల ఒక మహిళా ఆర్కెస్ట్రా బృందాన్ని సిద్ధం చేశా. అందులో సుమారు 60 మంది మహిళలు ఉన్నారు. వారికి ఉద్యోగాలు ఇచ్చి ప్రతి నెలా జీతం ఇస్తున్నా. వాళ్ల కోసం ఆరోగ్య, జీవిత బీమా కడుతున్నా. అంతేకాకుండా 'పొన్నియిన్ సెల్వన్', 'ఛావా' వంటి చిత్రాల కోసం వర్క్ చేసినప్పుడు సుమారు 200 మంది సంగీతకారులను అందులో భాగం చేశా. కొన్నిసార్లు కేవలం పాటల కోసమే 100 మందికి పైగా వర్క్ చేస్తుంటారు. ఆ విషయాలను నేను ఎక్కడా బయటపెట్టను. అలాగే దానికి సంబంధించిన ఫొటోలనూ పంచుకోను. కాబట్టి ఎవరికీ నా వర్కింగ్ స్టైల్ గురించి పెద్దగా అవగాహన ఉండదు" అని ఆయన వివరణ ఇచ్చారు.

# పవన్ కుమారుడిని కాపాడిన భారత కార్మికులకు.. సింగపూర్ ప్రభుత్వం అవార్డు



ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ స్కూల్లో ఏప్రిల్ 8న జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కోలుకుంటున్నాడు. ఈ ప్రమాదం నుంచి మార్క్ సహా కొంతమంది చిన్నారులను నలుగురు భారతీయ వలస కార్మికులు కాపాడారు. ఇటీవల సింగపూర్ ప్రభుత్వం వారిని సత్కరించింది. తాజాగా వారికి 'లైఫ్ సేవర్' అవార్డును ప్రదానం చేసింది. వారి ప్రాణాలు పణంగాపెట్టి పిల్లలను రక్షించినందుకు ఈ అవార్డును ప్రదానం చేసినట్లు సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ పేర్కొంది.

ఈ ప్రమాదంపై కార్మికులు మాట్లాడుతూ.. "మేము చూసేసరికి గదిలో పిల్లలు భయంతో వణుకుతూ, అరుస్తూ కనిపించారు. మూడో అంతస్తు నుంచి కొందరు పిల్లలు దూకేయాలని చూశారు. మేం వాళ్లతో మాట్లాడి దూకకుండా చూశాం. తర్వాత వారిని కిందకు తీసుకొచ్చాం. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. ఆమెను కాపాడలేకపోయినందుకు ఇప్పటికీ బాధపడుతున్నాం" అని

# '45' చిత్రీకరణలో ఉన్నప్పుడే నాకు క్యాన్సర్ అని తెలిసింది!

## ప్రముఖ కన్నడ నటుడు శివరాజ్‌కుమార్



కథే ఈ సినిమాకి హీరో అని చెప్పారు ప్రముఖ కన్నడ నటుడు శివ రాజ్ కుమార్. కన్నడ అగ్ర నటులు ఉపేంద్ర, రాజ్.బి శెట్టితో కలిసి ఆయన నటించిన చిత్రమే '45'. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఉమా రమేశ్ రెడ్డి, ఎం.రమేశ్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల హైదరాబాద్‌లో టీజర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివరాజ్ కుమార్ మాట్లాడుతూ "నాలుగు నుంచి ఐదు నిమిషాలు ఈ కథని వినిపించారు అర్జున్ జన్యా. అందుకే ఈ సినిమాకి '45' అని పేరు పెట్టుకున్నాం. ఉపేంద్రతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా చిత్రీకరణలో ఉన్నప్పుడే నాకు క్యాన్సర్ అని తెలిసింది. కీమోథెరపి తీసుకుంటూనే చిత్రీకరణలో పాల్గొన్నాను" అన్నారు. ఉపేంద్ర మాట్లాడుతూ "శివరాజ్ కుమార్‌తో ఈ సినిమాలో నటించడం సంతోషంగా ఉంది" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ఒక్క సన్నివేశం కూడా వృథా కాకుండా, ప్రీ విజువలైజేషన్‌తో ముందే సినిమాని చూసుకుని ఆ తర్వాత చిత్రీకరణ చేశాం" అన్నారు. సనాతన ధర్మం ప్రస్తావన ఈ సినిమాకి కీలకం అని చెప్పారు చిత్ర నిర్మాత.



# మండు వేసవిలో చల్ల గాలిలా...

## సారంగపాణి జాతకం

తెలుగు నటులున్న అచ్చ తెలుగు సినిమానే మా 'సారంగపాణి జాతకం' అన్నారు మోహనకృష్ణ ఇంద్రగంటి. క్రైమ్ అంశంతో కామెడీ సినిమాని తెరకెక్కించామని చెప్పారు. ఆయన దర్శకత్వంలో... ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా రూపొందిన చిత్రమిది. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ "మండు వేసవిలో చల్లటి గాలి వీస్తే ఎంత ప్రశాంతంగా, మనసుకు ఎంత ఆనందంగా ఉంటుందో ఈ సినిమా అలాంటి అనుభూతిని పంచుతుంది" అన్నారు.

# దిల్ రాజు ఏఐ కంపెనీ




ఎంటర్టైన్ మెంట్ రంగం ఎప్పటికప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది. దశాబ్దానికో కొత్త ట్రెండ్ వస్తోంది. అలా ఇప్పుడు ఏఐ హవా కొనసాగుతోంది. భవిష్యత్తులో మార్కెట్ ని శాసించేది అంతా ఇదేనని అంతా ఫిక్స్ అయ్యారు కూడా. ఇప్పటికే పలు బడా సంస్థలు దీనిమీద కోట్లు వెచ్చిస్తున్నాయి. తాజాగా స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కూడా ఏఐ పవర్ మీడియా కంపెనీని అనౌన్స్ చేశాడు. అంతేకాక ప్రముఖ కంపెనీతో భారీ ఒప్పందం కూడా కుదుర్చుకున్నాడు .

మారుతున్న టెక్నాలజీని సినీరంగంలో కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

ఈ విషయాన్ని తెలియజేస్తు దిల్ రాజు కంపెనీ వదిలిని వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టాలీవుడ్ సినిమాల్లో ఏఐ టెక్నాలజీకి సంబంధించిన పనులు చేసే 'క్వాంటమ్ AI గ్లోబల్'తో కలిసి.. తన కొత్త A% స్టూడియోను ప్రారంభించబోతున్నట్లు వీడియో ద్వారా తెలియచేశాడు. సినిమా ప్రస్థానం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు వచ్చిన మార్పులను ఈ చిన్నవీడియోలో చూపించారు. ఇప్పుడు ఏఐ అన్నిరంగాలను శాసిస్తుండటంతో... దిల్ రాజు ఈ కంపెనీని ఏర్పాటు చేస్తున్నాడట. దీని పూర్తి వివరాలు మే 4న ప్రకటిస్తారట. కామన్ గా దిల్ రాజు ఏడాదికి కనీసం ఆరేడు సినిమాలు తీయగల సత్తా ఉన్న నిర్మాత. సో తన సొంత సినిమాలన్నింటిలో ఇప్పుడు ఏఐ టెక్నాలజీతో ఉపయోగించే ఛాన్స్ కనిపిస్తోంది. డబ్బింగ్ నుంచి విజువల్ ఎఫెక్స్ వరకూ ఎలాంటి వర్క్ నైనా ఏఐతో చేసుకునే అవకాశం ఉంది. అందుకే టాలీవుడ్ కు ఇది కచ్చితంగా ఉపయోగపడుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు రాజు. ప్రస్తుతం దిల్ రాజు ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్?గా ఉన్నారు. మరోవైపు భారీ బడ్జెట్ సినిమాలు నిర్మిస్తూ, పంపిణీ చేస్తు బిజీగా ఉన్న ఆయన కొత్త కంపెనీకి శ్రీకారం చుట్టడం ఆయన ముందు చూపును తెలియచేస్తోంది.